
''ఏరా! మావయ్య కూతుర్ని చేసుకుంటే రెండెకరాల భూమిత్తాడు. కాడెడ్లు తోలతాడు. కావిడి పెట్లు పెడతాడు. అన్ని సరదాలూ తీరతాయి నీకు. ఈ మల్లిరాజు తన మనవ రాలికేమి యివ్వలేడు రా! తన కూతురు పోతే, అల్లుడు మళ్ళీ మనువాడితే, ఈ మనవరాల్ని పెంచాడు. అంతే. అతగాడికి, పెళ్ళి కర్చులు పెట్టుకోడం కూడా కనా కష్టమే! ఈ పిల్లని పెళ్ళాడితే నీకేమీ తీరవురా'' అని లక్ష్మమ్మ కొడుక్కి నచ్చచెప్పబోయింది.

''పోనీలే అమ్మా! ఈ పిల్లకైనా అయినింటి సమ్మందం ఎలా వస్తాది చెప్పు. అళ్ళివ్వలేకపోతేమాత్రం, మనకుంది చాల్దా? పిల్ల మంచిది. పనిమంతురాలు. ఈ లేనింటిపిల్ల నిన్ను కూచోబెట్టి సేవ చేసుకుంటుందమ్మా. నాక్కూడా యిష్టవేనమ్మా మల్లిరాజు మనవరాలంటే'' అని వెంకట్రావు తల్లికి నచ్చచెప్పాడు.



వాడి సుఖం కన్నా తనకేం కావాలనుకుని నిర్ణయించుకుని, రాధమ్మను కోడలుగా తెచ్చుకుంది లక్ష్మమ్మ.

ఆవిడ భర్తపోయాకా, ఈ కొడుకును పెంచి పెద్ద చేసి, ఆస్థిని పెంచడానికెంతో కష్టపడింది. వాడే సర్వస్వమనుకుంది. తన అన్నగారి కూతుర్ని కొడుక్కి చేసుకుంటే, మా బాగే! కాని, కొడుకు ఈ పిల్ల కావాలని మోజుపడుతుంటే, కాదనలేకపోయింది!

రాధమ్మ ఆరో క్లాసు చదువుకుంది. వెంకట్రావు తనేమీ చదువుకోని మూలాన, భార్య 'చానా' చదువుకుంది అనుకున్నాడు. ఇల్లు సర్దుకోడంలో కొన్ని మార్పులు తెచ్చి కొత్తదనం తెచ్చింది రాధమ్మ. పడకటింట్లో కొడుక్కీ కోడలుకూ కొత్తపందిరి మంచం చేయించింది లక్ష్మమ్మ. కోడల్ని కూతురికన్నా ఆప్యాయంగా చూసుకుంది. కొడుకు అన్నట్లుగా తను కూర్చుని సుఖపడలేదు. ఇంటిపనంతా తననెత్తినే వేసుకుంది. కొడుక్కి ఏలోటూ రాకుండా కోడలు చూసుకుంటే చాలనుకుంది.

వెంకట్రావుకు 'ప్రేమ' అంటే ఏవిటో అర్థం తెలవదు. కాని అతని అంతరంగంలో భార్య పట్ల ఉన్న ఆర్ద్రతకి పేరు ప్రేమ అయితే, అతనికన్నా ప్రేమికుడెవరు? బట్టలు మొదలు, ఆమె కోరుకున్నవన్నీ తెప్పించి యిచ్చాడు. ఆమె పుట్టింటి పేదరికాన్నెప్పుడూ గుర్తు చేయలేదు.

రాధమ్మ కూడా భర్త, అత్తగార్లంటే గౌరవంగానే వుంది. వారికి తనమీద గల అభిమానాన్ని ఆమె గుర్తించకపోలేదు. ఇలా రెండేళ్ళపాటు బాగానే జరిగిపోయింది.

# నాగరికత

A అడల్ట్స్ ఓన్లీ!

**మన్నె సత్యనారాయణ**

పనుల్లో రాటు తేలిన అత్తగారు ఇంటిపనంతా తానే చక్కబెడుతుంటే, రాధమ్మకు తీరిగ్గా వుంది. ఏవో పుస్తకాలు తెప్పించుకుని చదివేది. లోకం పోకడ తనకు బాగా తెలుసనుకునేది. ఈ పల్లెలూ, ఈ ఊళ్ళలోని జనమూ బాగా వెనకబడివున్నారనుకునేది. ఈ ఊరిలోనే, ఈ జనం మధ్యనే, 'నాగరికత' తెలిసిన తాను కూడా వుండిపోవాల్సి వచ్చిందని నిట్టూర్చేది. పుస్తకాల్లోనూ, సినిమాల్లోనూ, పట్టణాల్లోనూ కనిపించే మగాళ్ళు ఎంత నాగరికంగా వుంటారు! ఈ పూళ్ళో జనమేమిటి ఇలా వుంటారు? తన భర్త కూడా 'వీళ్ళలో ఒక్కడే' నాగరికుల మధ్య నుండవల్సిన తను, ఇక్కడ ఈ పల్లె జనం మధ్య దిగ్బంధమైపోయింది అనిపించేదామెకు.

అహం చేసే మొదటి పని ఆలోచనల్ని అంతం చేయడం! పొలాన పంట దమ్ము చేసి బురద చిలికిన బట్టల్తో వచ్చిన భర్త అనాగరికంగా కనిపించాడామెకు. అతని కృషి, కుటుంబ శ్రేయస్సు మీద అతనికున్న దీక్షా మొరటు పనుల్లా అనిపించాయామెకు.

''నాగలి పట్టకండి మీరు ఇంకో పనోడ్ని పెట్టుకోండి'' అంది.

''అన్నింటికీ పనోళ్ళ మీద ఆధారపడ్డం యెవసాయంలో కుదర్దు. రైతన్నవోడు నడుమొంచి పన్జేయాలి'' అన్నాడు వెంకట్రావు.

''ఎంత చెబితే అర్థమవుద్ది! నాగరికత తెలియని మనుషులు!'' చిరాగ్గా అనేసి తన గదిలోకెళ్ళిపోయింది రాధమ్మ.

కోడలి ప్రవర్తనకు లక్ష్మమ్మకు బాధ కలుగుతున్నది.

ఇలాగే, కొన్ని సందర్భాల్లో భర్తనూ, అత్తగార్నీ 'ఎడ్డి మనుషులు', 'మొరటు మనుషులు' అనే అర్థం వచ్చేలా ఛీత్కరించుకునేది. ఒకనాడు వెంకట్రావు తెల్లటి బట్టల్తో పొలం వెళ్ళాడు. అక్కడికెళ్ళాక, కాలువ గండిపడి నీరు చేలోకి వచ్చేస్తూంటే, అడ్డుకట్ట వేయవల్సి వచ్చింది. బట్టలు మురికయ్యాయి. తెల్లటి బట్టల్తో వెళ్ళి బురద చిలికిన బట్టల్లో యింటికొచ్చిన భర్తను చూసి, ''బురదలో దొర్లే ధానికి బురదే సువాసనంట! నా పిచ్చికాని, ఎడ్డిమనుషులకి నేర్పితేమాత్రం నాగరికత అబ్బుతుందా'' అంది ఛీత్కారంగా.

ఆ మాటలు విన్న అత్తగారి సహనం నశించింది.

"నాగరికతంటే ఏంటో ఆడికి తెలవదమ్మా. లేనింటి పిల్లవని, మీ తాత నీకు పెళ్ళి చెయ్యలేడని జాలిపడి, మంచిదానివని మనసుపడి నిన్ను చేసుకున్నాడు మేనమావ కూతుర్ని కాదని. నాగరికత లేకపోబట్టే అలా చేసుకునుంటాడు. ఆడు రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడతాంది నిన్నూ, నీకు పుట్టబోయే పిల్లల్నీ పోషించడానికే! బురదలో వుండేవాడ్ని యెందుకు చేసుకున్నావ్? ఏ నీటుగాడ్నో చేసుకోలేకపోయావా? నా కొడుకు నిన్ను ఆదుకుని చేసుకోపోతే, మీ తాత నిన్ను ఏ కూలి పని చేసుకునే వాడికో కట్టబెట్టేవాడు! గుర్తుంచుకుని మసలుకో" అని గట్టిగా ఎదుర్కొంది.

వారి మధ్య వాతావరణం అలా వుండగా, వాళ్ళ ఎదురింటి వాటాలోకి ఓ స్కూలు మాస్టరు అద్దెకొచ్చాడు. యువకుడు. పెళ్ళైంది. కాని భార్యనింకా తీసుకురాలేదు. అంత అందమైన వాడేమీ కాదు కానీ, టక్ చేసుకుని బూట్లేసుకుని నీటుగా వుండేవాడు. అతన్ని చూసిన మొదటి చూపులోనే రాధమ్మ 'ఎంత నీటుగా వుంటాడు' అని సంబరపడిపోయింది.

ఇద్దరి చూపులూ కలిసాయి. ఆమె చూపుల్లోని 'స్నేహ భావాన్ని' అతను గ్రహించకపోలేదు. అప్పటి నుండీ అతనితో భర్తను పోల్చడం మొదలుపెట్టింది. చపలమైన ఆమె మనసుకు ఔన్నత్యం అక్కర్లేదు. ఆకర్షణే!

వాళ్ళిద్దరూ ఎదురైనపుడల్లా ముందు స్నేహంగా-తరువాత కాంక్షతో చూసుకునేవాళ్ళు కళ్ళతో! ఆ తరువాత చిరునవ్వులు మొదలయ్యాయి. వాళ్ళకు మాట్లాడుకునే అవకాశం దొరకడం లేదు. కాని మనసులలోని కోరిక అర్థమవుతున్నది ఇద్దరికీ!

అత్తగారి తండ్రికి జబ్బుగా వుందని ఒకనాడు కబురొస్తే, ఆమె భర్త, అత్తగారూ అక్కడకెళ్లారు. మర్నాడు కాని రామని, జాగ్రత్తగా వుండమని చెప్పి వెళ్ళారు.

ఏకాంతంలో ఆమెలోని కోరికలు విజృంభించాయి. ఆమెలోని చపలత్వం, భర్తపట్ల వుండవలసిన నిబద్ధత, కృతజ్ఞత, సంస్కారాలను తృణప్రాయంగా యెంచింది.

ఆరోజు మధ్యాహ్నం, అతను స్కూలు నుండొచ్చి తన గదిలోకి వెళుతున్నాడు. అతనుంటున్న ప్రక్క వాళ్ళింట్లో వుందామె అప్పుడు.

"మా అత్తగారూ, ఆయనా వూరికెళ్ళారు. రేపుగాని రారు. ఇంటిదగ్గరెవరూ లేరు వస్తా" అని అతనికి వినబడేటట్లు, ప్రక్కవాళ్ళతో అనేసి తనింటికి వచ్చేసింది. తనునుద్దేశించే ఆ మాటలన్నదని అతను తేలిగ్గానే గ్రహించాడు.

ఆ సాయంత్రం స్కూలు విడవగానే, నేరుగా రాధమ్మ ఇంటికే వెళ్ళాడు మాస్టారు. అతను రావడం చూసి, కాస్త కంగారు కలిగినా, సంతోషపడిపోయిందామె. కర్ర కుర్చీలాగి, 'కూర్చోండి' అంది. గొంతు వణుకుతోంది. ఉద్వేగంతో అతను కూర్చున్నాడు.

"మీ పేరు!" అడిగాడు.

"రాధమ్మ" అంది తలవంచుకునే.

"మంచిపేరు. ఎన్నాళ్ళ నుంచో మీ యింటికి రావాలనుకుంటున్నాను. ఊరికనే..పరిచయం కోసమే! ఇంట్లో..ఎవరూ లేరా?"

"లేరు. ఆయనా, అత్తగారూ వూరికెళ్ళారు. రేపొస్తారు"

"ఇల్లు బావుంది. మీరే సర్దుకుంటారనుకుంటాను"

"ఊ.." అంది. అతడి పొగడ్తకు పొంగిపోతూ.

"ఎన్ని గదులున్నాయి?"

"రండి చూద్దురుగాని" అని పడక గదిలోకి దారి తీసింది.

అతనిక్కావల్సిందదే. ఆమె వెనకే వెళ్ళాడు.

గదిలో పందిరిమంచం, ఇతర సామాన్లు సర్దివున్నాయి.

"ఇది మీ పడగ్గదా?..బావుంది మీలాగే!" అన్నాడు ఆమె కళ్ళలోకి కాంక్షతో చూస్తూ. ఆమె పొంగిపోయింది.

"ఇంత బాగా సర్దుకున్నారు కదా! మీ ఆయన మీ కళాదృష్టినీ, మీ అందాన్నీ రోజూ మెచ్చుకుంటారనుకుంటాను"

నిజానికా గది ఏమంత బాగా లేదు. ఏమంటుందోనని అన్నాడు.

"ఆయనకదేమీ పట్టదు.." అంది.

"మీ అందం కూడానా?"

"ఊ" అంది కొద్దిగా సంశయంతో.

ఈ క్షణాన్నీ అందువలన కలిగిన అవకాశాన్నీ దాటిపోనివ్వదలచుకోలేదతను. "అరె!" అంటూ దగ్గరకెళ్ళాడు. కొద్దిగా వణుకుతున్న ఆమె భుజాల్ని తన రెండు చేతుల్లోనూ నొక్కాడు.

"నీలోని ఇంత అందాన్ని గుర్తించలేకపోతే, అతనేం మగాడు!" అన్నాడు. అతని స్పర్శతో ఆమె శరీరమంతా పులకించిపోయింది!

ఆ రాత్రంతా అతనక్కడే వుండిపోయాడు.

ఓసారి, పినతల్లిగారి వూరెళతానని, మరోసారి తండ్రిగారి వూరెళ్ళి వస్తాననీ ఇంట్లో చెప్పి, అతన్తో వెళ్ళి రెండేసి, మూడేసి రోజులు బైట గడిపొచ్చేది. భర్తకు, అత్తగారికి అనుమానం రాలేదు, కాని ఎదురింటి వాళ్ళూ, బైట వాళ్ళూ వీళ్ళ వ్యవహారం పసిగట్టేసారు.

మాస్టారు మరోవూరికి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. తర్వాత, కొద్ది రోజులకి, ఒక రోజు

## ఎక్కువవుతున్న టీనేజ్ అబార్షన్స్



నిశ్చయంగా సంప్రదాయానికి, నైతిక విలువలకు అత్యంత ప్రాధాన్యమిచ్చే భారత దేశంలో కూడా ఈ టీనేజ్ అబార్షన్స్ ఎక్కువ అవుతున్నాయి.

ఆ అమ్మాయి పేరు చెప్పడానికి ఇష్టపడలేదు. వయసు కేవలం పదిహేను సంవత్సరాలే. మరి ఆ మాష్టారు ఏ మాటలు చెప్పి వశపర్చుకున్నాడో కాని ఆమె గర్భవతి అయ్యింది. ఆ విషయం తెలిసేసరికి సమయం దాటిపోయింది. ఫలితంగా నాటు వైద్యాన్ని నమ్ముకోక తప్పలేదు. అది కాస్తా వికటించడంతో ఆ మొగ్గ రాలిపోయింది. ఈ సంఘటన జరగటానికి కొన్ని రోజుల ముందు నుంచి "తన చెల్లెలు గది దాటి బయటకు వచ్చేదికాదని, మాటా పలుకూ లేకుండా శూన్యంలోకి చూస్తుండేదని, ఆమె ఎందుకలా తయారయ్యిందా అని అనుకున్నామే కాని విషయం ఇది అని గ్రహించలేకపోయా" మని ఆ అమ్మాయి అన్న ఏడుస్తూ చెప్తుంటే వినేవారికి గుండె తరుక్కుపోతుంది. గురువులు తమ విద్యార్థులను కన్నపిల్లల్లా చూడటం మన సంస్కృతి. మరి దానికి తిలోదకాలిచ్చినట్టున్న ఈ ఆచార్యుల ప్రవర్తనకు మానవ సమాజం సిగ్గుతో తలవంచుకోవడం మినహా ఏం చేయగలదు?

ఓ సర్వే ప్రకారం ప్రపంచవ్యాప్తంగా దాదాపు ప్రతి సంవత్సరం రెండు మిలియన్ల మంది టీనేజ్ అమ్మాయిలు అనాగరికంగానూ, అతిహేయమైన నాటు పద్ధతుల్లోనూ అబార్షన్లకు సిద్ధమవుతున్నారట. చిలి, అర్జెంటైనాలలో 1/3వ వంతు మరణాలు ఇలాంటి అబార్షన్స్ కారణంగా జరుగుతున్నవే. నైగర్‌లో ఈ సంఖ్య మరీ ఎక్కువగా ఉన్నట్టు ఇంటర్నేషనల్ ప్లాన్డ్ పేరెంట్‌హుడ్ ఫెడరేషన్ తెలియజేస్తోంది. మొత్తం మరణాలలో పంతొమ్మిది ఏళ్ళ లోపు అమ్మాయిల మరణాలరేటు ఇక్కడ 72 శాతం ఉండటం అందరిని దిగ్భ్రాంతికి గురి చేస్తోంది.

మరి ఏం చేయాలి? అంటే పిల్లలతో ముఖ్యంగా టీనేజర్స్‌తో తల్లిదండ్రులు ఎక్కువ సమయం గడపాలి. వారి ఫ్రెండ్స్ ఎవరో, ఎవరితో ఎక్కువగా తిరుగుతున్నారో తెలుసుకోవాలి. సెక్స్ విషయంలోను తరువాత ఎదురయ్యే సమస్యల గురించి తల్లులు పిల్లలను ఎడ్యుకేట్ చేయాలి. ఆరోగ్యవంతమైన హాబీల వైపుకి వారి దృష్టిని మళ్ళించాలి.

-కె.బి.

రాధమ్మ కనిపించలేదు.

''రాధమ్మ మాస్టరుతో లేచిపోయింది'' అని చెప్పుకున్నారంతా.

''పువ్వుల్లో పెట్టుకుని చూసుకున్నాడు వెంకట్రావు ఎదవ పన్జేసింది'' అనుకున్నారంతా.

వెంకట్రావు మ్రాన్పడిపోయాడు. ''నేనేం లోటు చేసాను? నాలో ఏం లోపం వుంది?'' అని మౌనంగా రోదించాడు. లక్ష్మమ్మ దుమ్మెత్తిపోసింది.

★★★

ఓ సంవత్సరం గడిచిపోయింది.

''ఏం తప్పు చేసావన్రా అలా దిగాలు పడుంటావ్? అది చేసిన మోసానికి ఎన్నాళ్ళిలా గుంటావ్? మగాడివి, నీకేంరా! మావయ్య రెండోదాన్ని చేత్తానంటున్నాడు. చేసుకోరా'' అని బ్రతిమాలేది లక్ష్మమ్మ.

''అమ్మా, చేసుకుంటాలేవే ఇప్పుడప్పుడే వద్దమ్మా'' అని దాటవేసేవాడు.

ఒకనాడు సుబ్బయ్య మావ వీధిలో కనిపించి, ''ఒరే, వెంకట్రావ్. ఇన్నావా? ఆ మేట్రు(మాస్టారు) దీన్నివొదిలేసి పెళ్ళాం దగ్గరికి వెళ్ళిపోయాడంట. ఆ వూళ్ళో వాళ్ళంతా దీన్ని తిట్టిపోత్తన్నారంట'' అన్నాడు. వెంకట్రావేమీ మాట్లాడలేదు.

మర్నాడు పొలం వెళుతుంటే, నాగయ్య అన్నాడు. ''ఎంకట్రావా! తెల్సిందా? ఆ మేట్టారు రాధమ్మ నొదిలేసి పోయాడంట. దాన్దగ్గరున్న కాతంత బంగారమూ అమ్మేసి సోకు చేసాడంట. ఇంకేం లేదంట దాన్దగ్గర. అది దిక్కూ మొక్కూ లేకుండా వుందంటా వూళ్ళో. నిన్ను దగా చేసినందుకు, దానికి మా బాగా జరిగింది'' అప్పుడు కూడా ఏమీ మాట్లాడేదు వెంకట్రావు.

వెంకట్రావు పొలం వెళ్ళి పాలేర్ని బండికి గూడు కట్టమన్నాడు. బండి కట్టుకుని తనొక్కడే తోలుకుని బయల్దేరాడు.

ఇంటి ముందు బండి ఆగితే, ''ఎవరా?'' అని రాధమ్మ తొంగి చూసింది. బండిదిగిన వెంకట్రావును చూసి నిర్ఘాంతపోయింది. వెంకట్రావులోనికొస్తే, మ్రాన్పడిపోయింది. నేలమీద కూలబడి వెక్కి వెక్కి ఏడ్చింది. అతనేమీ మాట్లాడ్లేదు. ఆమెవంకే చూస్తూ నిలబడున్నాడు.

ఆమె ఏడుపు ఆపింది. ఒక్క నిమిషం నిశ్శబ్దం.

''లేచి బండెక్కు'' అన్నాడు.

ఆమె లేవలేదు. తల మోకాలి మీద పెట్టుకుని కుమిలి యేడ్చింది. అతను దగ్గరకెళ్ళి, ఆమె రెక్కపట్టుకుని, 'లే' అని లేవదీసాడు. లోనికెళ్ళి ఆమె బట్టల పెట్టె ఒక్కటే తీసుకుని, ఆమెనో చేత్తో నడిపించుకుని వచ్చి బండెక్కించాడు.

★★★

గుమ్మం ముందాగిన బండిలోంచి, కొడుకూ రాధమ్మా దిగడం చూసి మౌనంగా వుండిపోయింది లక్ష్మమ్మ. సాయంత్రం వరకూ ఎవరూ ఎవరితోనూ మాట్లాడుకోలేదు.

ఆ సాయంత్రం వసారాలో కొడుకు మౌనంగా కూర్చునివుంటే, లక్ష్మమ్మ వచ్చి దగ్గరగా కూర్చుంది.


''ఏరా, లేనింటి పిల్లని జాలిపడి చేసుకున్నావు. మంచిదన్నావు. నన్ను బాగా కడతేరుత్తుందన్నావు. నిన్ను పేనంగా చూసుకుంటుందన్నావు...పువ్వుల్లో పెట్టి చూసుకున్నావు దాన్ని. అదేమో, మోజుపడి ఆడెవడితోనో యెల్లిపోయింది. ఆడదైవుండీ కూడా, ఇంత పాడు పన్జేసింది..మళ్ళీ..'' అన్నదామె బాధగా.

''అమ్మా! ఆ మాస్టారిక్కూడా పెళ్ళాం వుంది. అయినా, అతనూ ఈ పాడుపనే చేసాడు. నాకు మాత్రం బాధగా లేదామ్మా. కాని, మనల్ని నమ్ముకుని మనింటికొచ్చింది నన్ను మనువాడి..తప్పు చేసింది నిజమే! అతనొదిలేసాడు. దానికి కన్నవాళ్ళవేపు పట్టించుకునేవాళ్ళెవరూ లేరు. తప్పు చేసిందని మనవూ వొదిలేత్తే, దాని బతుకు యీదిపాలైపోద్దమ్మా! ఎంతైనా, అందరం మనుసులమే కదమ్మా..'' అన్నాడు.

తన కొడుకును 'చదువులేనోడు', 'నాగరికత' లేనోడు అంది రాధమ్మ. నాగరికత అంటే యేమిటో తనకు తెలవదు. కాని తన కొడుకులో వున్న ఈ 'మహానుభావుడు'కి ఇంకేం నాగరికత కావాలి! అనుకుని గర్వంతో పొంగిపోయిందా తల్లి!

★


తళుకులీనే మీ కళ్ళకు తగని ఆ కళ్ళజోడెందుకు?



దృష్టి అనేది భగవంతుడిచ్చిన వరం. దానిని అలక్ష్యం చేసి మీ బంగారు భవిష్యత్తునెందుకు పాడు చేసుకుంటారు? మావద్దకు రండి. మీ దృష్టిదోషాన్ని హై-టెక్ లేజర్ పరికరాలతో మటుమాయం చేస్తాం.

అందమైన మీ కళ్లకు సుందరమైన ప్రపంచానికి మధ్య అద్దాల అడ్డుగోడలెందుకు?. కొన్ని నిముషాలు మాత్రమే పట్టే లాసిక్ లేజర్ చికిత్స చేయించుకుని తళుకుమనే కళ్లతో తిరిగి వెళ్ళండి. ఈ ఆధునిక ప్రక్రియతో మీ ఆదుర్దాలిక మటుమాయం!

సమయం ఆదా అవుతుంది. సంతృప్తి మీదవుతుంది.

సత్వర, సురక్షిత, బాధారహిత దృష్టిదోష చికిత్సకోసం...

అరవింద్
కంటి ఆసుపత్రి
హైదరాబాద్

(అరవింద్ విజువల్ కేర్ ప్రై. లి.)
12-2-824, సంతోష్ నగర్ కాలనీ,
మెహదీపట్నం, హైదరాబాద్ - 500 028.
ఫోన్ : 3513743, 3512474.

Abhinav